**Eenadu**

# పోలీసు డ్రైవర్, మెకానిక్ పోస్టులకు వయోపరిమితి పెంపు

## సవరణ నోటిఫికేషన్ జారీ చేసిన ఏపీ పోలీసు నియామక మండలి

**ఈనాడు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్‌లో డ్రైవర్లు, మెకానిక్‌ల ఉద్యోగాల భర్తీ కోసం గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్‌కు ఏపీ పోలీసు నియామక మండలి మంగళవారం సవరణ నోటిఫికేషన్ విడుదల చేసింది. పోలీసు ఉద్యోగాలకు వయోపరిమితి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈ సవరణ ప్రకటన జారీ చేసినట్లు ఏపీ పోలీసు నియామక మండలి ఛైర్మన్ అతుల్‌సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాజా నోటిఫికేషన్ ప్రకారం మెకానిక్ ఉద్యోగాల జనరల్ అభ్యర్థులకు 18-24 ఏళ్ల మధ్య, డ్రైవర్ కొలువుల జనరల్ అభ్యర్థులకు 18-27 ఏళ్ల మధ్య వయోపరిమితి అర్హతగా నిర్దేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాలకు చెందిన అభ్యర్థులకు మరో అయిదేళ్ల సడలింపు ఉంటుంది.